ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 13.08.2026 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. లోక్‌సభ ఈరోజు నిరవధికం గా వాయిదా పడింది.
2. గనులు, ఖనిజాల సవరణ బిల్లు 2026ను రాజ్యసభ ఈరోజు ఆమోదించడంతో, ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందింది.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలో 2024-25 సంవత్సరాలకు సంబంధించి 115 మంది కళాకారులకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్‌లు, అవార్డులను ప్రదానం చేస్తున్నారు.
4. ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-----------------------------

**LS - SINE DIE**

లోక్‌సభ నిరవధిక వాయిదా పడింది. గత నెల 20న ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు 25 రోజుల్లో 19 సార్లు సమావేశామై ఈరోజుతో ముగిశాయి. ఈ సమావేశాల్లో అనేక రకాల శాసనపరమైన, జాతీయ అంశాలపై చర్చలు జరిగాయి. పబ్లిక్ ఎగ్జామినేషన్స్ సవరణ బిల్లు 2026, జాతీయ గౌరవ అవమానాల నివారణ సవరణ బిల్లు 2026, ట్రిబ్యునల్స్ రిఫార్మ్స్ బిల్లు, 2026, పన్నులు, ఇతర చట్టాల సవరణ బిల్లు 2026, నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సవరణ బిల్లు 2026 కేరళ పేరు మార్పు బిల్లు 2026 వంటి అనేక ముఖ్యమైన బిల్లులు ఆమోదం పొందాయి.

అయితే, నీట్ పేపర్ లీక్ పై విద్యార్థుల నిరసనలు, నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యల ఆరోపణలు, అయోధ్య రామమందిర విరాళాలలో జరిగినట్లు ఆరోపించిన అవకతవకలపై ఈ సమావేశాలలో పదేపదే అంతరాయాలు ఏర్పడ్డాయి.

**NSD**

------------------------

**REV. RS - MINES AND MINERALS**

గనులు, ఖనిజాల సవరణ బిల్లు 2026ను రాజ్యసభ ఈరోజు ఆమోదించడంతో ఈ బిల్లు పార్లమెంట్ ఆమోదం పొందింది. మైనింగ్ రంగాన్ని మరింత సమర్థవంతంగా, పెట్టుబడిదారులకు అనుకూలంగా మార్చడంతో పాటు, దేశంలో పెరుగుతున్న అత్యవసర ఖనిజాల డిమాండ్‌ను తీర్చడానికి ఈ బిల్లు దోహదపడుతుంది.

**NSD**

------------------------

**ANUPRIYA OPPOSITION**

పార్లమెంట్‌లో పదేపదే జరుగుతున్న అంతరాయాలపై ప్రతిపక్షాలను కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్ విమర్శించారు. ప్రజాస్వామ్య, పార్లమెంటరీ సంప్రదాయాలను ప్రతిపక్షాలు అగౌరవపరుస్తున్నాయని ఆమె ఆరోపించారు. పార్లమెంట్ ఆవరణలో ఆకాశవాణితో మాట్లాడుతూ ఆమె.. ప్రతిపక్షాల తీరును దేశమంతా చూసిందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంపై గానీ, పార్లమెంటరీ సంప్రదాయాలపై గానీ ప్రతిపక్షాలకు ఎలాంటి నమ్మకం లేదని ఆమె ఆరోపించారు.

**NSD**

------------------------

**SRIJAN-TEXTILES**

చేనేత రంగంలోని మహిళలను అభినందించడానికి, దేశ వస్త్ర వారసత్వానికి వారి స్ఫూర్తిదాయక సేవలను గుర్తించడానికి కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఈరోజు న్యూఢిల్లీలో **ఒక** ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. 6 చేనేత క్లస్టర్ల నుంచి వంద మందికి పైగా మహిళా నేత

కార్మికులు ఈ సమావేశంలో పాల్గొని.. చేనేత సంప్రదాయాలను పరిరక్షించడంలో వారి సృజనాత్మకత, పాత్ర తాలూకు కథనాలను పంచుకుంటారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**FM LIBERIA VISIT**

లైబీరియా విదేశాంగ మంత్రి సారా బైసోలో న్యాంతి భారత్ లో రెండు రోజుల పర్యటన నిమిత్తం ఈ ఉదయం న్యూఢిల్లీకి చేరుకున్నారు. న్యూఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ఈరోజు మన విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ తో ఆమె సమావేశమవుతారు. భారత్, లైబీరియాల మధ్య ఉన్న ఆత్మీయ, సన్నిహిత సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఈ పర్యటన ఒక మంచి అవకాశాన్ని అందిస్తుందని విదేశాంగ మంత్రిత్వ శాఖ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది.

**NSD**

------------------------

**TIRANGA- NAIDU**

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈరోజు న్యూఢిల్లీలోని సఫ్దర్‌జంగ్ విమానాశ్రయ ప్రాంతంలో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమంలో భాగంగా తిరంగా యాత్రను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందన పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఐక్యత, దేశభక్తికి ప్రతీకగా జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఎగరేసేందుకు అన్ని వర్గాల ప్రజలు ఒక్కటవుతున్నారని ఆయన కొనియాడారు. దేశం ముందుకు సాగుతున్న తరుణంలో ప్రతి ఒక్కరికీ దేశ ప్రయోజనాలే ఎప్పుడూ అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

**Byte- RAM MOHAN NAIDU**

**NSD**

------------------------

**PREZ- SANGEET AWARDS**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము న్యూఢిల్లీలో 2024-25 సంవత్సరాలకు సంబంధించి 115 మంది కళాకారులకు సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్‌లు, అవార్డులను ప్రదానం చేస్తున్నారు. సంగీతం, నృత్యం, నాటకం, జానపద, గిరిజన కళలు, తోలుబొమ్మలాట, సంప్రదాయ నాటక రంగం, ఇతర అనుబంధ రంగాలలో ప్రదర్శన కళలకు వారు అందించిన అత్యుత్తమ సేవలకు గాను ఈ పురస్కారాలు ప్రదానం చేస్తున్నారు. ఈ ఫెలోషిప్‌లు, అవార్డులకు ఎంపికైన వారు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందినవారు. అకాడమీ ఫెలోషిప్ కింద మూడు లక్షల రూపాయల నగదు బహుమతి అందజేస్తారు. అలాగే అకాడమీ అవార్డు కింద తామ్రపత్రం, దుశ్శాలువాతో పాటు లక్ష రూపాయల నగదు బహుమతిని అందజేస్తారు.

**NSD**

-----------------------

**PREZ - NCSC ANNUAL REPORT**

షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ 2024-25 వార్షిక నివేదికను నిన్న రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించింది. ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ చర్యలు, రాజ్యాంగ రక్షణలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ప్రస్తుత యంత్రాంగాలను బలోపేతం చేయడంపై తగిన చర్యలు తీసుకోవాలని కమిషన్‌ను రాష్ట్రపతి ఆదేశించారు. షెడ్యూల్డ్ కులాల కోసం ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిబంధనల పనితీరుపై ఈ నివేదిక సమగ్ర సమీక్షను అందజేస్తుందని సామాజిక న్యాయ, సాధికారత మంత్రిత్వ శాఖ తెలిపింది. అలాగే, షెడ్యూల్డ్ కులాల సామాజిక-ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో జరిపిన సంప్రదింపులు, క్షేత్రస్థాయి పర్యటనలు, విస్తృత సమీక్షల నుంచి సేకరించిన కీలక అంశాలను ఈ నివేదిక పొందుపరిచింది.

**NSD**

-----------------------

**SHAH RAJNATH - HOLKAR**

సామాజిక సంస్కర్త అహిల్యాబాయి హోల్కర్ వర్ధంతి సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆమెకు నివాళులర్పించారు. దేవాలయాల పునరుద్ధరణ, పునర్నిర్మాణం నుండి పుణ్యక్షేత్రాల అభివృద్ధి వరకు వారసత్వ పరిరక్షణలో అహిల్యాబాయి హోల్కర్ అసమానమైన సేవలు అందించారని కొనియాడారు. మహిళా విద్యను ప్రోత్సహించడం, వితంతు పునర్వివాహాలను సమర్థించడం ద్వారా మహిళలను సాధికారత వైపు నడిపించి.. ప్రజా సంక్షేమం, న్యాయం, సుపరిపాలనలో ఆమె ఒక ఆదర్శాన్ని సృష్టించారని హోంమంత్రి పేర్కొన్నారు.

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడుతూ.. అహిల్యాబాయి హోల్కర్ ప్రజల కేంద్రంగా సాగిన పాలన, తిరుగులేని ధైర్యం, అద్భుతమైన పరిపాలనా నైపుణ్యాలకు అసాధారణ ప్రతీకగా నిలిచారని తెలిపారు. సమాజంలోని అట్టడుగు, గిరిజన వర్గాల జీవనోపాధి, సంక్షేమం కోసం ఆమె అనేక చర్యలు తీసుకున్నారని ఆయన వెల్లడించారు.

**NSD**

------------------------

**GOYAL- TOR SIGNING**

ఆఫ్రికాతో భారత్ సంబంధాలు ఎప్పుడూ పరస్పర గౌరవం, విశ్వాసాలపైనే ఆధారపడి ఉన్నాయని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. న్యూఢిల్లీలో భారత్ - సౌత్ ఆఫ్రికన్ కస్టమ్స్ యూనియన్ ప్రాధాన్య వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ సందర్భంగా పీయూష్ గోయల్ మాట్లాడుతూ... ఈ నిష్పాక్షికమైన, సమతుల్యమైన ఒప్పందం భారత్, SACU దేశాల రెండింటికీ ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు.

**S/B – PIYUSH GOYAL**

**NSD**

------------------------

**IMD WEATHER**

ఒడిశా, పశ్చిమ బెంగాల్‌లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. కర్ణాటక, తూర్పు ఉత్తరప్రదేశ్, గుజరాత్, తమిళనాడు, కారైకల్, పుదుచ్చేరి, అండమాన్ నికోబార్ దీవులు, కేరళ, గోవా, రాజస్థాన్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నెల 15వ తేదీ వరకు మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హిమాచల్ ప్రదేశ్, జార్ఖండ్, జమ్ము-కశ్మీర్, లద్దాఖ్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఈశాన్య రాష్ట్రాల్లో కూడా ఇటువంటి వాతావరణ పరిస్థితులు ఉండే అవకాశం ఉందని తెలిపింది. అలాగే రానున్న రెండు రోజుల్లో ఆంధ్రప్రదేశ్, పశ్చిమ బెంగాల్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలలో ఉరుములు, మెరుపులు ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD వెల్లడించింది.

**NSD**

**-----------------------**

**NEELAM :: KAVITA DPP**
**13.08.2026**

**LS - SINE DIE**

The Lok Sabha has been adjourned sine die. The Monsoon session, which began on the 20th of last month, concluded today after 19 sittings spread over 25 days. The House witnessed discussions on a wide range of legislative and national issues. Several important Bills including, the Public Examinations (Prevention of Unfair Means) Amendment Bill, 2026, the Prevention of Insults to National Honour (Amendment) Bill, 2026, the Tribunals Reforms Bill, 2026, the Taxation and Other Laws (Amendment) Bill, 2026, the National Co-operative Development Corporation (Amendment) Bill, 2026 and the Kerala (Alteration of Name) Bill, 2026 were passed.

However, the session also saw repeated disruptions over the issue of students' protests over the NEET paper leak, alleged police action against protesting students and alleged anomalies in Ayodhya Ram Temple

donation.

**<>DIPENDRA/ANAND/MAIL/ 1133**

**NEELAM :: KAVITA DPP 13.08.2026**

**ANUPRIYA OPPOSITION**

Union Minister Anupriya Patel criticised the Opposition over repeated disruptions in Parliament, accusing it of showing disrespect towards democratic and parliamentary traditions. Talking to Akashvani News at Parliament premises Ms. Patel said the entire country had witnessed the Opposition's behavior. She alleged that the Opposition had no faith in democracy or parliamentary traditions.

**BYTE- ANUPRIYA PATEL (NSD WHATSAPP)**

**<>AKSHIT/MAIL/ 1157**

**NEELAM :: KAVITA DPP 13.08.2026**

**REV. RS - MINES AND MINERALS**

Parliament has passed the Mines and Minerals (Development and Regulation) Amendment Bill, 2026 with the Rajya Sabha approving it today. The bill aims to make India's mining sector more efficient, investment-friendly and well-equipped to fulfil the country's growing demand for critical minerals.

**<>DIPENDRA/ANAND/WHATSAPP/ 1159**

**NEELAM DP-I 13.08.2026**

**PREZ- SANGEET AWARDS**

President Droupadi Murmu is presenting the Sangeet Natak Akademi Fellowships and Awards for the years 2024 and 2025 to 115 artists in a special investiture ceremony in New Delhi. The awards recognise outstanding and sustained contributions to India’s performing arts, covering music, dance, theatre, folk and tribal arts, puppetry, traditional theatre and other allied forms.

The Fellows and Awardees selected represent the nation as a whole, and belong to different States and Union Territories. The honour of Akademi Fellow carries a purse money of three lakh rupees, while the Akademi Award carries a purse money of one lakh rupees besides a Tamrapatra and Angavastram.

**<><>AMAN/1201 HRS**

**NEELAM DP-I**
**13.08.2026**

**FUR. REV. FM LIBERIA VISIT**

Minister of Foreign Affairs of Liberia Sara Beysolow Nyanti arrived in New Delhi this morning. **She** is on a two day visit to the country. She will meet Foreign Minister Dr S Jaishankar during the day at Hyderabad House in the national capital. The External Affairs Ministry in a social media post said that the visit provides an opportunity to further strengthen the warm and close ties between India and Liberia.

According to MEA, Liberia is a beneficiary of the duty-free tariff preference scheme extended by India which will facilitate Liberian exports of timber, vegetable oil, rubber and other commodities to India. At present, there are over 200 Indian companies operating in Liberia in various sectors including automobiles, mining, health-care, electronics and pharmaceuticals. Liberia is a member of the International Solar Alliance.

**AMAN/1148 HRS**

**SANJIO EP-I 12.08.2026**

**PREZ - NCSC ANNUAL REPORT**

The National Commission for Scheduled Castes (NCSC) has submitted its Annual Report for 2024-25 to President Droupadi Murmu at Rashtrapati Bhawan today. During the occasion, the President directed the Commission to envision measures aimed at strengthening and streamlining the existing mechanisms for the effective implementation of Constitutional safeguards and welfare measures for the Scheduled Castes. The Ministry of Social Justice and Empowerment said that the report presents a comprehensive review of the functioning of the Constitutional provisions for Scheduled Castes. It outlines key findings from extensive reviews, spot visits and consultations with Central and State Governments regarding the

implementation of welfare schemes and socio-economic development programmes for Scheduled Caste.

**<><>SAUMYA/PRIYA/2054**

**NEELAM DP-1 13.08.2026**
**TIRANGA- NAIDU**

Union Civil Aviation Minister Ram Mohan Naidu today flagged off a Tiranga Yatra under the Har Ghar Tiranga campaign at Safdarjung Airport Area in New Delhi. Talking to media, he expressed immense pride and happiness over the overwhelming public response to the initiative. He highlighted that people from all walks of life are coming together to celebrate the national tricolor, reflecting a strong spirit of unity and patriotism. Mr Naidu said that the nation's interest must always remain the highest priority for everyone as the country moves forward together.

**Byte- RAM MOHAN NAIDU**

**<><>AMAN/1014 HRS**

**SHUKLA DP-I 13.08.2026**

**SHAH RAJNATH - HOLKAR**

Union Home Minister Amit Shah today paid tributes to social reformer Ahilyabai Holkar on her death anniversary. In a social media post, Mr Shah said that Ahilyabai Holkar made unparalleled contributions to the preservation and restoration of heritage, ranging from the renovation and reconstruction of temples to the development of pilgrimage sites. The Home Minister added that by empowering women through the promotion of female education and widow remarriage, Ahilyabai Holkar set an ideal for public welfare, justice, and good governance.

On the occasion, Defence Minister Rajnath Singh said that Ahilyabai Holkar exemplified an extraordinary model of people-centric governance, indomitable courage, and adept administration. Mr Singh said that she took numerous vital steps for the livelihood and welfare of society's deprived and tribal communities. The Defence minister emphasized that her life is an inspiring saga of justice, good governance, women's empowerment, public

welfare, and the preservation of India's cultural heritage.

**SAMARTH/ANKIT/0939 HRS**

**SRIJAN-TEXTILES**

Ministry of Textiles will organise 'Srijan: Voices from the Loom', a special gathering celebrating the women behind India's handlooms and recognising their inspiring journeys, voices and contributions to the weaving heritage of the country. The programme will be held in New Delhi today. Secretary of the Ministry of Textiles Neelam Shami Rao will attend the programme. The Ministry said that during the session over hundred women weavers from 6 handloom clusters will share their stories of Resilience, Creativity and Role in preserving India's Weaving Traditions. An anthology featuring the inspiring stories, journeys and voices of these women weavers will also be released on the occasion.

**GOYAL- TOR SIGNING**

Union Minister of Commerce and Industry Piyush Goyal today said that India's engagement with Africa has always remained standing with mutual respect and trust. The Minister said this while addressing the signing ceremony of Terms of Reference (TOR) for India - South African Customs Union (SACU) Preferential Trade Agreement in New Delhi. On the occasion Mr Goyal said that the fair and balanced agreement will bring immense benefits for both India and SACU nations. He expressed hope that the agreements will be finalised in the next few months. Mr Goyal said that with this agreement India will play an important role in the growth of sectors such as Healthcare and Information Technology of SACU countries. He also said that the agreement will strengthen and cement the relationship between India and SACU countries. Talking about the Free Trade Agreements (FTAs), He said that India has finalised nine FTAs in the last 5 years.

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has predicted the formation of a low-pressure area over the North Bay of Bengal, leading to extremely heavy rainfall expected in Odisha and Gangetic West Bengal today. Weather Department said that heavy rainfall conditions are also likely to prevail over Karnataka, East Uttar Pradesh, Gujarat, Tamil Nadu, Karaikal, Puducherry, Andaman and Nicobar Islands, Kerala, Goa and Rajasthan for the day. Similar weather conditions are expected over Madhya Pradesh, Chhattisgarh, Himachal Pradesh, Jharkhand, Jammu and Kashmir, Ladakh, Madhya Maharashtra, Uttarakhand and North Eastern parts of India till 15$^{th}$ of this month. According to IMD, Andhra Pradesh, Gangetic West Bengal, Interior Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal are expected to witness thunderstorms, lightning and gusty winds during the next two days.